జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :10 పేజీలు 8 వెల : 5 గురువారం 02 అక్టోబర్ 2025









## రాజమహేంద్రవరం-తిరుపతి విమాన సర్వీసు ప్రారంభం



ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

దిల్లీ: రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి విమాన సర్వీసును పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. దిల్లీలోని రాజీవ్‌గాంధీ భవన్ నుంచి ఎంపీ పురందేశ్వరితో కలిసి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. టికెట్ ధర మొదటి 35 సీట్లకు రూ.1999, తర్వాత 35 సీట్లకు రూ.4000 మూడు నెలలపాటు అందుబాటులో ఉంటుందన్నారు. దిల్లీ, ముంబయికి ప్రారంభించిన విమాన సర్వీసులు నిండుగా నడుస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభిస్తామన్నారు.పురందేశ్వరి మాట్లాడుతూ తిరుపతికి విమాన సర్వీసును ప్రారంభించుకోవడం శుభపరిణామమని చెప్పారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ ఈ విమాన సర్వీసులను నడపనుంది. దీని ద్వారా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వాసులకు ఆకాశయానం ద్వారా ఆధ్యాత్మిక యాత్ర దగ్గరకానుంది. రెండో తేదీ నుంచి షెడ్యూల్ ప్రకారం ఈ సర్వీసు అందుబాటులోకి రానుంది. మంగళ, గురు, శనివారాల్లో అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ దీన్ని నడపనుంది.బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శం: రామ్మోహన్ నాయుడుదివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా రామ్మోహన్‌నాయుడు నివాళులర్పించారు. పాత పార్లమెంట్ భవనం సెంట్రల్ హాల్‌లో బాలయోగి చిత్రపటం వద్ద ఆయన అంజలి ఘటించారు. బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శమని చెప్పారు. కోనసీమ గడ్డ నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో లోక్‌సభ స్పీకర్‌గా ఆయన పనిచేసి తెలుగువారి కీర్తిని ఎల్లలు దాటించారన్నారు.

## 15 నెలల్లో 4,71,574 మందికి

# ఉద్యోగాలిచ్చాం

**ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం**

**ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ**

**సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం**

**దత్తి గ్రామంలో పెన్షన్లు పంపిణీ సభలో సిఎం చంద్రబాబు**

విజయనగరం: ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఎపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం చంద్రబాబు వివరించారు.



రేపు, ఎల్లుండి తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



3నలలయ్ బలయ్ కార్యక్రమం

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి

తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మార్మోగాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.



## నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం

**దేశ సేవలో ఎప్పుడూ ముందే**

**ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..ఒక నిర్మాణాత్మక శక్తి**

**శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ వెల్లడి**

న్యూఢిల్లీ:భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్



సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు.

# బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి



హైదరాబాద్: బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ



హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృద్ధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# 3నఅలయ్ బలయ్ కార్యక్రమం

## ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం7



హైదరాబాద్: దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందించారు. గవర్నర్‌గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.

# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు

డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరఫున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని

సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు.

# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు



హైదరాబాద్: తొమ్మిది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్‌బండ్‌పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఊపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ గిన్నీస్ బుక్‌లో చోటు సాధించింది. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ

ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# ఇంద్రీకీలాద్రికి పోటెత్తిన భక్తులు

**కనకదుర్గమ్మకు టిటిడి తరపున పట్టువస్త్రాలు**

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా



బుధవారం శ్రీమహిషాసుర మర్దిని అలంకారంలో భకత్ఉలకు దర్శనమిచ్చారు. దీంతో భక్తులు వేకువజామునుంచే అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. ఈ సందర్భంగా అమ్మవారికి తితిదే బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, నన్నపనేని సదాశివరావు, టి.జానకి దేవి, ఎ.రంగశ్రీ.. పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ ఆదేశాల మేరకు తితిదే తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వచ్చామని సుచిత్ర ఎల్లా తెలిపారు. అమ్మవారికి మహర్నవమి రోజున పట్టువస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దుర్గమ్మ కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. నన్నపనేని సదాశివరావు మాట్లాడుతూ.. అమ్మవారి చల్లని చూపు రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. తిరుమలలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమ్మవారు మరింత శక్తినిచ్చి రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నామన్నారు. సారెతో ఆలయానికి విచ్చేసిన తితిదే బృందానికి దుర్గగుడి అధికారులు ఘన స్వాగతం పలికారు.

# ఆయుధ పూజకు ప్రాధాన్యం

## వాహన పూజలకూ ప్రత్యేకత

హైదరాబాద్: దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ది కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల

సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది.

## మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామం నందు దేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా 10వ రోజున శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.బుధవారం రోజున గిరిగెట్ల గ్రామంలోని బసవేశ్వర దేవాలయం నందు దేవీ నవరాత్రుల ఉత్సవాలను మఠం గిరిబసవరాజు స్వామి ఆధ్వర్యంలో మఠం శంకర స్వామి,మఠం సతీష్ శర్మలు శ్రీ మహిషాసుర మర్దిని దేవికు నూతన వస్త్రాలను ధరింపజేసి,ప్రత్యేక పూలతో అలంకరించి అమ్మవారుకు కుంకుమార్చనలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు శ్రీ మహిషాసుర మర్దిని దేవి ప్రసాదాన్ని వితరణ చేశారు.అనంతరం పంచభూతాల సాక్షిగా శ్రీ మహిషాసుర మర్దిని దేవి మంత్రోచ్చారణతో భక్తులకు ప్రత్యేక హెూమాలను నిర్వహించారు. అనంతరం వేద పండితులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని,ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారని వారు తెలియజేశారు.ఆసక్తిగల భక్తులు దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాలుపంచుకోవచ్చని వారు తెలియజేశారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,మంచి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హెూమాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు మఠం శంకర స్వామి,సతీష్ శర్మ లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే.

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



మైదుకూరు మండలం, శివపురం పంచాయతీ, భీమ్ లింగయ పల్లె, మాజీ సర్పంచ్ మహబూబ్ హుస్సేన్ గారి మరణ వార్త తెలుసుకొని, వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచిన మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌరవనీయులు పెద్దలు రాష్ట్ర వైఎస్ఆర్సిపి క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు శ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు జడ్పిటిసి భర్త ఏవి సుబ్బారెడ్డి, మైదుకూరు పట్టణ అధ్యక్షులు కేపీ లింగన్న మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్ ,మూలె భరత్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ గల్లా నరసింహా రెడ్డి, సర్పంచ్ అన్నలూరు శ్రీనివాసులరెడ్డి,సర్పంచ్ మల్లేశ్వర రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకుడు ఉండే కోటి అంజి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి పట్టణంలోని 23 వ వార్డులో అభయాంజనేయ స్వామి టెంపుల్ దగ్గర నిర్వహించిన బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న ఉందే కోటి కౌసల్య అంజి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజ ప్రారంభం చేయడం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాల్వాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని నిమజ్జన వేడుకలలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సువర్ణ, లావణ్య, బాలమ్మ, సుహాసిని, అరుణ బాలస్వామి, హరికృష్ణ, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు

## కన్యకా పరమేశ్వరిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ఆర్యవైశ్య సంఘం కమిటీ ఆహ్వానం మేరకు జి.వి.సత్రం లోని శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నమైదుకూరు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గౌరవనీయులు పెద్దలుశ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారుఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నేతలు,ఘన స్వాగతం పలికి,అనంతరం దర్శన ఏర్పాట్లు చేసి,అనంతరం ఆయనను దుస్సాలువ గజ మాల తో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు...ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘ నేతలు, వై.యస్.ఆర్.సిపి నాయకులు ఎంఎన్ఆర్ ,మైదుకూరు ఉప ఎంపీపీ యు.రఘురామిరెడ్డి, మండల కన్వీనర్ నరసింహారెడ్డి,చిన్న ఎం.యన్.ఆర్., వేణుగోపాల్ ,రామశివ, సర్పంచ్ అన్నలూరు శ్రీనివాసుల రెడ్డి,సర్పంచ్ బండి నాగేంద్ర ప్రసాద్,దశధరామిరెడ్డి, -మూఢమాల నరసింహ రెడ్డి ఎం ఎన్ ఆర్- నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కొలిమిగుండ్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి...**



**కొలిమిగుండ్ల అక్టోబర్ 1 (ఉదయం న్యూస్):**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సచివాలయం2 లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మూలే రామేశ్వర్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలోనే పెన్షన్ లబ్ధిదారులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే తమ లక్ష్యం అని మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, గూలి నాగేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,బొట్టు స్వామి, చంద్రశేఖర్, పుల్లయ్య, మందా విజయ్, గొంగటి హుస్సేన్ రెడ్డి, టైలర్ రాముడు, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్స్ పైన రైతులకు అవగాహన కార్యక్రమం.

**రైతుల జీవన ప్రమాణాలు మరియు ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వ నిర్ణయం.**

**మైదుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి.**



**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

బుధవారం నాడు మైదుకూరు పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన అధికారుల ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి మరియు సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్యవసాయ శాఖ ఏ డి ఏ ఎం. కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ప్రత్యేక చొరవతో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ఉపయోగించే వివిధ రకాల వస్తువులు మరియు పనిముట్లపై గతంలో ఉన్న 13% జీఎస్టీ నుంచి ప్రస్తుతం 5 శాతానికి తగ్గించడం జరిగింది ఇందులో ముఖ్యంగా వ్యవసాయ ట్రాక్టర్లు ,వ్యవసాయ యంత్రాలు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు అదేవిధంగా ఆక్వా కల్చర్ పరికరాలు మరియు పాల క్యాన్లు ,12 రకాల బయో పెస్టిసైడ్స్, పంటకోత మిషన్లు మొదలగు వాటిపైన సుమారు 7% జిఎస్టి తగ్గించడం వలన రైతాంగానికి ఎంతగానో లాభదాయకంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్థానిక జిఎస్టి డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ ఎస్. చంద్ర నాయక్ మాట్లాడుతూ వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ రకాల వస్తువులు వాటిపైన విధించే జీఎస్టీ వివరాలు మరియు తగ్గించిన జిఎస్టి ప్రకారం రైతులకు లబ్ధి చేకూరే వివిధ రకాల సమాచారాన్ని క్లుప్తంగా రైతులకు వివరించారు ప్రస్తుతం తగ్గిన జిఎస్టి ప్రకారం కొనుగోలు చేయాలని ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే జీఎస్టీ అధికారులను సంప్రదించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు రైతాంగానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. మైదుకూరు మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె.వి శ్రీధర్ నాయుడు గారు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, డ్రోన్లు, పాల కాన్స్ ధరలు జీఎస్టీ తగ్గించడం వల్ల రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా స్థానిక మండల వ్యవసాయ అధికారి ఈ. బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను రైతులకు చేర్చే దిశగా పూర్తి అవగాహన కార్యక్రమాల ద్వారా చర్యలు తీసుకుంటామని సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించి వారు కొనుగోలు చేసే సామర్థ్యం పెంచే దిశగా మరియు అధిక దిగుబడులు సాధించే దిశగా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి వారి ఆదాయం పెరిగే దిశగా అవగాహన కల్పిస్తామని రైతులను ఉద్దేశించి తెలిపారు. ఏపీఎంఐపీ ఏం ఐ ఓ సిద్ధారెడ్డి గారు మాట్లాడుతూ సూక్ష్మ సేద్యం సాగు చేస్తున్న రైతులకి డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఏర్పాటు కొరకు కేంద్ర ప్రభుత్వం 12 నుంచి 5 శాతంకి తగ్గించింది. తద్వారా రైతుల జీవన ప్రమాణాలు మెరుగయి ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ గుర్రప్ప గారు పాల్గొని రైతులకి పట్టు పట్టు పరిశ్రమ, జీఎస్టీ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో వ్యవసాయ ట్రాక్టర్లు మరియు వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు వాటి ధరలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసా య అనుబంధ శాఖల అధికారులు, రైతులు, ఎరువుల దుకాణదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో అందరం బాగుండాలివనపర్తిశాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .

**ఉదయం న్యూస్ వనపర్తి**

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు.మంగళవారం రాజపేట, ఏదుల, చెన్నారం, గోపాల్పేట, పొల్కేపహాడ్, బుద్ధారం గ్రామంలో శరన్నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గ మాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు గ్రామస్తుల కోరిక మేరకు ఏదుల గ్రామంలోని పురాతన ఆలయాన్నిఅభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాననీ ఎమ్మెల్యే పేర్కొన్నారుకార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, ఏదుల గ్రామ కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, నాయకులు కొంకి వెంకటేష్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్, సురేష్ గౌడ్, సురేందర్, జానకి రాములు, రమేష్, శివన్న, అబ్దుల్లా, అచ్యుత రామారావు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుదాల, వాహనాల పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి**

జిల్లా ప్రజల జీవితాలలో శాంతి సౌభాగ్యాలు విలసిల్లాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దుర్గా మాత ఆశీస్సులతో శాంతియుత వాతావరణంలో జరుగాలివనపర్తి: నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్లి అన్నారు.మంగళవారం రోజు దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయదశమి పర్వదినం సందర్భంగా నవరాత్రి వేడుకల్లో దుర్గాష్టమి సాయుధ దళ పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., వారి సతీమణి అపర్ణ మరియు పోలీసు అధికారులతో కలిసి పోలీసులు విధులలో వినియోగించే ఆయుదాలకు, మరియు వాహనాలకు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.



విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలకు, వాహనాలకు, ఎలాంటి ఆటంకం,అవరోదం లేకుండా ఉండాలని బ్రాహ్మణుల మంత్రోచ్చారణాల మధ్య పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసు ఆయుధాలకు, వాహనాలకు పూజలు నిర్వహించామన్నారు.

జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిషలు ప్రజలకు అందుబాటులో ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకొనేలా దుర్గా మాత కరుణా, కటాక్షాలు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు పోలీసువారిపై ఉండాలని ఎస్పీ, కోరారు. ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు,సిబ్బందికి, ప్రజలకు వారి వారి జీవితాలలో ఈ విజయదశమి శాంతి సౌభాగ్యాలను విలసిల్లేలా ఆ దుర్గమ్మ ఆశీస్సులు అందించాలని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ , వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి , వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ,రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, సురేందర్, మగ్దూం బారి, జిల్లాలోని ఎస్సైలు, సాయుధ దళ పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# మరమ్మతులకు నోచుకోని పశు వైద్యశాల

**ఇంతకీ పశు వైద్యులు ఉన్నారా?**

**సమాచార హక్కు ఐక్యవేదిక మండల అధ్యక్షుడు వై రామచంద్ర**

**వేళకు అందని వైద్యం అంటున్న గ్రామస్తులు**

**కొత్తాళం ఉదయం న్యూస్ :**




: మండల కేంద్రంలో పశువులకు వైద్యం కరువైందని పశు వైద్యశాలకు వచ్చిన రైతులు కనీసం నిలబడడానికి కూడా పశు వులకు స్థలం కరువైందని సమాచార హక్కు ఐక్యవేదిక మండల అధ్యక్షుడు వై రామచంద్ర మరియు సభ్యులు. పేర్కొన్నారు. పశు వైద్యశాలలో పశు వైద్యుడు ఎప్పుడు చూడలేదని ఎప్పుడు వస్తాడో తెలియదని గ్రామస్తులు పేర్కొంటున్నారని వాపోయారు. ఇక్కడ పనిచేస్తున్న ఏ హెచ్ ఏ మరియు అటెండర్లు మాత్రమే పశువులకు వైద్యం నిర్వహిస్తున్నారని. కొన్ని పశు వులకు వైద్యం అందగా రోగుల బారినపడి పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరమ్మతులు నోచుకోక పశు వైద్యశాల భారీ వర్షానికి చుట్టూ నీరు చేరడంతో మురుగు నీరు కలుషితమై దుర్వాసన వస్తుందని పశువుల రైతులు పేర్కొన్నారని అంటున్నారు. పశువైద్యశాలకే రోగం వస్తే పశువులకు ఎక్కడ వైద్యం జరుగుతుందని మండిపడ్డారు. నీరు నిలబడి కూలడానికి సిద్ధంగా ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని పశువులకు ఎటువంటి సదుపాయాలు లేవని అన్నారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి పశువైద్యాలను మరమ్మతులు చేయించాలని కోరారు. లేనిచో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

# వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో 33 వార్డులో దుర్గ మాత విగ్రహం దగ్గర పూజలు చేసిన మాజీ మంత్రి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వల్లబ్ నగర్ దుర్గ మాతను దర్శించుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వల్లబ్ నగర్ 33 వార్డులో రామ్ సేన యూత్ మరియు మహిళా సంఘం సభ్యులచేత నెలకొల్పిన దుర్గామాత విగ్రహం దగ్గర మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రిమాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ మాజీ కౌన్సిలర్స్ ఉంగ్ల%శీ% తిరుమల్ అలేఖ్య గులాం సూర్యవంశం గిరి సునీల్ వాల్మీకి చిట్యాల రాము బీచుపల్లిసాగర్ రాఘవేంద్ర క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## ముసలివాడు గ్రామంలో పెన్షన్ల పంపిణీ మరియు జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



కొత్తపల్లి మండలము ముసలిమడుగు గ్రామములో పింఛన్ల పంపిణీ కార్యక్రమము మరియు %+హ% అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో గౌ. ముస్తాక్ మౌలానా , మైనార్టీ ఛైర్మన్ వారు, శ్రీమతి కె. దాసరి మేరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కొత్తపల్లి మండలము వారు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# ఆయుధ మరియు వాహన పూజల్లో పాల్గొన్న

**పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు దసరా పండగ సందర్భంగా నిర్వహించిన ఆయుధ, జమ్మి మరియు వాహన పూజా కార్యక్రమాల్లో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ. కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.ఆర్. భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్ రిజర్వు ఇన్స్పెక్టర్లు లు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్, సిఐలు శ్రీనివాస్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, బిల్లా కోటేశ్వర్ , సరిలాల్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కొక్కెరంచ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి మండల కన్వీనర్ ఏ. నారపు రెడ్డి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



కొత్తపల్లి మండలం కొక్కెరంచ గ్రామంలో పేదల సేవలో– ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏ నారపురెడ్డి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈ రామచంద్ర గౌడు, లక్ష్మణ గౌడు, జయన్న, బోయ రాజు మరియు సచివాలయ సిబ్బంది నాగన్న, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి జిల్లా ఎస్పీ:.రావుల గిరిధర్ ఐపీఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పోలీసులకు వారి కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు.సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టే ఆటపాటలు, కోలాటాలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు.కన్నుల పండుగగా వనపర్తి జిల్లా పోలీసు కుటుంబం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు.బతుకమ్మ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సతీసమేతంగా హాజరై వేడుకలను ప్రారంభించారుబతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసుకార్యాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ జిల్లా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వారి సతీమణి బండి అపర్ణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల అధికారులు, సిబ్బంది, మహిళ అధికారులు, వారి కుటుంబసభ్యులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకేచోట చేర్చి, రంగురంగుల చీరలతో బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలతో ఆడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సందడి చేశారు..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్ద పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని ఎస్పీ అన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీసు సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు.

అనంతరం అందంగా, సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు, కార్యాలయం ఏవో, సునందన, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మహిళా ఎస్సైలు, స్వాతి, రాణి, రజిత,దివ్య. హిమబిందు, జిల్లాలోని ఎస్సైలు, మహిళ పోలీసు సిబ్బంది పోలీసుకార్యాలయం సిబ్బంది,

# ఆటోవాలా గా ఎమ్మెల్యే అరవింద బాబు

**ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం**

**ఈనెల 4వ తేదీన భారీ ఆటో ర్యాలీ**

నరసరావుపేట, ఉదయం న్యూస్, అక్టోబర్ 01:



నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం పట్టణంలో ఆటో డ్రైవర్‌గా మారి, ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల కోసం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం గురించి వివరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15,000 ఆర్థిక సహాయం అందజేయడానికి అక్టోబర్ 4 నుంచి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటీ) ద్వారా నిధులు జమ చేయనున్నాము అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈ పథకం ద్వారా రూ.435 కోట్లతో డ్రైవర్లకు వాహన నిర్వహణ, బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వంటి ఖర్చులకు ఉపశమనం కల్పించనున్నాం. గత వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.10,000 నుంచి రూ.12,000 వరకు ఇచ్చింది, కానీ మేము దీన్ని రూ.15,000కి పెంచాము అన్నారు. ఇది మా మ్యానిఫెస్టో వాగ్దానాల్లో భాగం అని డాక్టర్ అరవింద బాబు పేర్కొన్నారు. పేదల సేవ కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ పథకం ద్వారా డ్రైవర్ల ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది అని ఆయన ఉద్ఘాటించారు.

పల్నాడు జిల్లా విషయానికొస్తే, జిల్లాలో దాదాపు 12,000 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఉన్నారు. వీరిలో 10,500 మంది ఈ పథకానికి అర్హులుగా ఉన్నారు అని అన్నారు. వీరికి రూ.15.75 కోట్లు జమ కానున్నాయి అన్నారు. నరసరావుపేట మండలంలో 4,500 మంది దరఖాస్తు చేసుకోగా, కొందరు డ్రైవింగ్ లైసెన్స్ అప్‌డేట్ సమస్యల కారణంగా తిరస్కరించబడ్డారు అని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు వార్డ్ సచివాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల లోపాలు, ఇంధన ధరల పెరుగుదల, ఫ్రీ బస్ స్కీమ్ వల్ల ఆదాయం 20–25% తగ్గడం వంటి సవాళ్లను డ్రైవర్లు ఎదుర్కొంటున్నారు. ఈ ఆర్థిక సహాయం దసరా పండుగ సమయంలో వారికి ఊరట కల్పిస్తుంది, అని డాక్టర్ అరవింద బాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది డ్రైవర్లలో 60% మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందినవారు ఉన్నారు అని అన్నారు. వీరందరికీ ఈ పథకం ద్వారా రూ.435 కోట్లు అందనున్నాయి అని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి 'సూపర్ సిక్స్' కార్యక్రమాల్లో భాగంగా ఈ పథకం మరో మైలురాయి. డ్రైవర్లు తమ ఆధార్, ఆర్‌సి బుక్, డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను సరిగ్గా అప్‌లోడ్ చేసుకోవాలని కోరుతున్నాం అన్నారు. ఈ పథకం గ్రామీణ జిల్లాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకొస్తుందని నమ్ముతున్నాం అని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు కరీంనగర్ లో మీడియాతో ముఖ్యాంశాలు:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం మొదలైంది. ముందు జడ్పీటీసీ అభ్యర్థులను డిక్లేర్ చేయాలి. ఏకగ్రీవంగా ఉన్న చోట బి.ఫాం ఇవ్వాలి. వార్డు మెంబర్ నుండి జడ్పీటీసీ దాకా అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుంది. అత్యధిక స్థానాలను సాధిస్తాం.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పార్టీ బీఆర్ఎస్. కేంద్ర నిధులను దారి మళ్లించి గ్రామాలను దెబ్బతీశారు. నాడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కల్పించారు. తాజామాజీ సర్పంచులు పడిన యాతన వర్ణణాతీతం. పంచాయతీలకు కరెంట్ బిల్లులు కూడా కట్టలేని దుస్థితి తెచ్చారు.

కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసింది. రైతు భరోసా ఇయ్యడం లేదు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం క్రమం తప్పకుండా రైతుల అకౌంట్లో నిధులు జమ చేస్తోంది. ఉచితంగా బియ్యం అందిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. రోడ్లు, నర్సరీలు, ఇంటింటికీ నీళ్లు సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో జరుగుతున్నవే.

బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తే, కాంగ్రెస్ పార్టీ మోసాలు చేస్తోంది. బీజేపీ మాత్రం అభివృద్ధిపైనే మాట్లాడుతోంది. బీజేపీని ఆదరించాలని కోరుతున్నా. గ్రామాలకు రూ.40 వేల కోట్లు ఎరువుల పేరుతో సబ్సిడీ ఇస్తోంది. ఎరువుల పంపిణీ చేతగాక కృత్రిమ కొరతకు పూర్తి బాధ్యులు కాంగ్రెస్ దే, లక్ష మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఖరీఫ్ సీజన్ లో పూర్తిస్థాయిలో ఎరువులను పంపిణీ చేస్తున్నాం.

పార్టీ ఫిరాయింపులకు బీజేపీ వ్యతిరేకం. పార్టీని వీడేటప్పుడు రాజీనామా చేయాలన్నదే మా అభిమతం.

# పిడుగురాళ్ల లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**పంపిణీలో పాల్గొన్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, అక్టోబర్ 01 :**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 13వ వార్డు మరియు 14వ వార్డులకు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు




# తెలంగాణలో పింక్ బుక్ లేదు, రెడ్ బుక్ లేదు, బ్లూ బుక్ లేదు

**మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ మాత్రమే**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు కుటుంబ సభ్యులను కించపరిచేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు. డీజీపీ శివధర్ రెడ్డిడీజీపీ గా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు.ఏ లక్ష్యంలో నన్ను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తాములోకల్ బాడీ ఎన్నికలు మాకు మొదటి చాలెంజ్.శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నాము పోలీస్ శాఖలో 17000 ఖాళీలు ఉన్నాయి ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

బేసిక్ పోలీసింగ్ తో సాంకేతికను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తాము.మావోయిస్టులు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారు.

బయటకు రావడానికి, ఆయుదాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాం అని ప్రకటన రిలీజ్ చేశారు

జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగింది అని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారు.

వేణుగోపాల్ ఇచిన స్టేట్ మెంట్ జగన్ ఖండించారు

ప్రజా పోరాట పంథా సక్సెస్ అవట్లేదు అని మావోయిస్టులే అంటునారు.

పోలీసులు వేధిస్తారని అని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతి లోకి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

చాలా మంది ఇప్పటికే పార్టీ నుండి బయటకు వస్తున్నారు రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ సుజాతక్క కూడా లొంగిపోయారు.

మావోయిస్టుల లతో మాకు ఇక్కడ సమస్య లేనపుడు వాళ్ళతో చర్చలు అనవసరం.

సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీం లకు పూర్తి సహకారం ఉంటుంది.

బేసిక్ పోలింగ్ మరియు విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము.

మాకు ఉన్నదంతా ఖాకీ బుక్ మాకు పింక్ బుక్కు గురించి తెలియదు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో పదవ రోజు.

శ్రీ కామేశ్వరీ అమ్మవారి మూలమూర్తికి అలంకారయి కామేశ్వరీ

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



చిద్విలాసిని కామేశ్వరిఈ పండుగను పదిరోజులు చేసినా రాత్రులు మాత్రం తొమ్మిదే. దశమి రోజున అమ్మవారు కామేశ్వరీ అవతారంలో రాక్షససంహారం చేసి ఎంతో ప్రశాంతతతో, చిరునవ్వుతో సకల విజయాలు ప్రసాదిస్తుంది. ఈహ తొమ్మిది రోజుల్లోనూ సువాసినీ పూజ. ప్రతిరోజూ ఒక మల్లెపూవును అమ్మవారిగా భావనచేసి ఆమెకు సర్వ ఉపచారాలు చేసి, వస్త్రం, ఫలం సమర్పించాలి. ఈ పది రోజులూ పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు పంచిపెడితే సౌభాగ్యం లభిస్తుంది. దేవీభాగవత పారాయణం, శ్రీదేవీ సప్తశతీ పారాయణం,హెూమం సర్వ శ్రేష్ఠం. దుర్గా ద్వాత్రింశమాలాస్తోత్రం 108సార్లు పారాయణం చేస్తే అఖండఫలితాలు లభిస్తాయి, అలాగే కుమారీ పూజను ఆచరించి మంచి ఫలితాలను పొందవచ్చు. రోజుకొక బాలికను పూజించాలి. కేవలం 10 ఏళ్లలోపు బాలికలు మాత్రమే ఉండాలి. భక్తి శ్రద్ధలతో పూజించి ఆ తల్లి కరుణను కోరితే తప్పక ఆమె కరుణిస్తుంది.

## దుష్ట సంహారం,శిష్టరక్షణ దుర్గాష్టమి ప్రత్యేకత.దుర్గాష్టమి సందర్భంగా.

**ఉదయం న్యూస్ వనపర్తి**



దుర్గామాతను దర్శించుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాన్ గల్ రోడ్డులోని నెహ్రూ కమ్యూనిటీ హాల్ లో సింహసేనా ఆధ్వర్యములో ప్రతిష్టించిన దుర్గావతరములో ఉన్న దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహసేనా ఆధ్వర్యములో గత 13ఏండ్లుగా దుర్గామాత నవరాత్రులు నిర్వహించడం హర్షదాయకం అని అన్నారు. పండుగలు ప్రజలలో భక్తిప్రభత్తులు ఐకమత్యం పెంపొందిస్తాయి అని ఈ విజయ దశమి ప్రజలలో సుఖసంతోషాలు,అష్ట ఐశ్వర్యాలు,ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల.అశోక్,మాజీ కౌన్సిలర్స్ నందిమల్ల. శారద,కంచ. రవి,చిట్యాల. రాము,చంద్రశేఖర్,అంజి యాదవ్,కానయపల్లి .చంద్రమ్మ,లక్ష్మన్న,సత్యం సింహసేనా యువత కె. రవి,శ్రీధర్,కార్తీక్,శ్రీకర్,శేఖర్ తదితరులు ఉన్నారు

## జీఎస్టీ 2.0 తగ్గింపుతో పేద ప్రజలకు తగ్గనున్న భారం

రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి.

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



గ్రామీణ ప్రాంతాలలో జిఎస్టీ 2.0 తగ్గింపుతో పేద ప్రజలపై చాలా భారం తగ్గుతుందని ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి అన్నారు. బుధవారం రోజున చెన్నంపల్లి గ్రామంలో జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటపతి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేది నుండి అమలు చేసిన జిఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఎంత మేర లాభం చేకూరుస్తున్నాయో విషయాలను ఆయన ప్రజలకు వివరించారు. ప్రజలకు చేకూర్చిన మేలును వివరించేందుకు ఈనెల 16వ తేదీన కర్నూల్ పట్టణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మా భాష మాట్లాడుతూ జీఎస్టీ 2.0 వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్య,వైద్యం, పరిశ్రమలు,ఎలక్ట్రానిక్స్,బంగారు తదితర వస్తువులు కొనుగోలు చేసేందుకు కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కార్యదర్శి పద్మావతి,సచివాలయ సర్వేయర్ రాజేంద్ర,టిడిపి నాయకులు రామయ్య, డీలర్ శీనప్ప,అక్బర్ బాషా,కోటేష్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీల్ చైర్ అందచేసిన నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం

పేద దివ్యాంగులకు నిరంతర సహకారం: డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



పక్షవాతంతో మంచానికే పరిమితమైన రామయ్య అనే వృద్ధునికి చక్రాల కుర్చీ అవసరం వున్నదని తెలపడంతో,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున అతని సోదరుడు లక్ష్మయ్య గురుస్వామికి చక్రాల కుర్చీ అందచేశారు.


నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పీ.వి. రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నిరుపేద దివ్యాంగులకు సహకారం సంఘం తరపున, లయన్స్ క్లబ్, ఐఎంఎ, మరియు ఇతర దాతల సహకారంతో నిరంతరం కొనసాగిస్తామన్నారు. అవసరమున్న దివ్యాంగులు సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్యతో పాటు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వెంకటరావు, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు తోట శ్రీనివాస్, రామయ్య, మురళీధర్ పాల్గొన్నారు.

## గ్రామ ,వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు వినతిపత్రం

నంద్యాల వార్డు సెక్రటరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులులి

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



. గ్రామ , వార్డు సచివాలయ ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన నంద్యాల వార్డు సెక్రటరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు . ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ మీరు చెప్పిన అంశాలన్నీ సంబంధిత శాఖ వారికి తెలియజేస్తానని తెలిపారు కార్యక్రమంలో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరి , నరేంద్ర , పద్మావతి , శ్రీలక్ష్మి , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# తెలుగు ఆయకట్టు రైతు కోసం ఎస్సార్ 1 ప్రాజెక్టు నుండి మొదలైన రైతు సేవా సమితి గ్రామబాట. ఏవి.రమణ.

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




కడప జిల్లాలో ఎస్ ఆర్1 ఎస్ ఆర్ 2, బ్రహ్మం సాగర్లతో 1.67. వేల సాగునీటి ఆయకట్టు కలిగి అసంపూర్తిగా ఉన్న తెలుగు గంగ ప్రాజెక్టు పంట,పిల్లకాలువల పూర్తి కోసం, అలాగే గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో రైతు సేవా సమితి మొదలెట్టిన గ్రామబాట కార్యక్రమం ఈరోజు దువ్వూరు మండలంలోని చల్లబసాయపల్లి గ్రామం వద్దనున్న ఎస్ ఆర్ 1 ప్రాజెక్టు వద్ద నుంచి ప్రారంభించడం జరిగిందని రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ తెలిపారు. ఈరోజు గ్రామ బాటలో మండలంలోని చల్ల బస్సాయాపల్లి, చిన్న సింగనపల్లి, మనే రాంపల్లి, చింతకుంట గ్రామాలలో రైతులు, ప్రజలతో కలిసి తెలుగు గంగ ఆయకట్టు సమస్యతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు అందవలసిన పథకాలు ఏవిధంగా అందుతున్నాయని కూడా తెలుసుకోవడం జరిగింది. గ్రామాలలో రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నుంచి 6000 రూపాయలు మాత్రమే అందినదని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్కరూపాయి కూడా అందలేదని అలాగే గత సంవత్సరం ప్రభుత్వం మండలాన్ని కరువు మండలాన్ని ప్రకటించిన రైతుకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని ఈ సంవత్సరం ఉల్లి పంట పండించిన రైతు పరిస్థితి దారుణంగా ఉందని పంటకు గిట్టుబాటు ధర కలిగించి కొనుగోలు చేసి ఆదుకోవాల్సిన ప్రభుత్వం హెక్టర్కు ఉల్లిపంట రైతుకు రెండు లక్షల రూపాయలు ఖర్చవుతా ఉంటే కేవలం హెక్టార్కు 50 వేల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పి చేతులు దులుపుకుంటుందని రైతులు తెలియజేశారు. ఈ సమస్యలపై రైతులతో రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పైన రైతులందరూ ఐక్యమై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎదుర్కొని ప్రశ్నించాలని లేకపోతే రైతుల పరిస్థితులు దారుణమైతాయని అన్నారు. రమణ మాట్లాడుతూ మండలంలో గ్రామ బాట నిర్వహించిన తర్వాత తెలుగు గంగ పంట పిల్లకాలలో సమస్యలతో పాటు గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దువ్వూరు రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈరోజు జరిగిన ఈ గ్రామబాట కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గకార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, సమితి దువ్వూరు మండల శాఖ అధ్యక్షులు కృష్ణయ్య, సమితి నియోజకవర్గ సభ్యులు, చెక్ పోస్ట్ శ్రీనివాసులు, కోటయ్య గారి మురళి, రాజా అక్కిదాసరిరమేష్, మూలే రామాంజనేయరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు, మిద్దె వెంకటరమణ, మొయిళ్ళ కాలవ నాగార్జున, కైపు భాస్కర్, చిన్న గులవలూరు శేఖరయ్య, చల్లబసాయపల్లె సంఘన.లక్ష్మిరెడ్డి,అఖిలభారత రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు. నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, పల్లె నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, తిరగం రెడ్డి శంకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా





**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. హైమావతి ఆధ్వర్యంలో జిల్లాలోని**

**ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎంసిసి బృందాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. సెప్టెంబర్ 29 నుండి ఎన్నికల రిజల్ట్ వచ్చిన తర్వాత మళ్లీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ ముగిసిందనే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని అన్నారు. షెడ్యూల్ ప్రకారం రెండు దశలలో జడ్పిటిసి, మరియు ఎంపిటిసి ఎన్నికల పోలింగ్, మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏమి చేయాలో ఏమి చేయరాదో అన్ని నిఘా బృందాలు క్లుప్తంగా తెలుసుకోవాలని సూచించారు. ఓటర్లు ప్రశాంత వారంలో తమ ఓటు హక్కును స్థానిక సంస్థల ఎన్నికలలో వినియోగించుకునేందుకు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించకుండా పర్యవేక్షించేందుకు ఎంసిసి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని మీకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరికీ ఒకే విధమైన నిబంధనలు వర్తిస్తాయని స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిబంధన మేరకు అవకాశాలు కల్పించాలని అదే సమయంలో ఎవరు నిబంధనలను అతిక్రమించి ఓటర్లను మభ్యపెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం లాంటివి చేయకుండా నిఘా ఉంచాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా అన్ని నిగా బృందాలు పగడ్బందీగా తమ విధులను నిర్వహించాలని అన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీం ల వద్ద సిసి కెమెరా, వీడియో మరియు హ్యాండ్ కెమెరాలను ఏర్పాటు చేశామని అన్నారు. నిఘా బృందాల పనితీరుపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పనిచేయాలని అన్నారు. ప్రజలు అత్యవసరానికి తీసుకువెళ్లే నగదును స్వాధీనం చేసుకొని ప్రజలను ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని ఎన్నికల నిబంధనల మేరకు 50వేల రూపాయల కంటే ఎక్కువ తమ వెంట తీసుకు వెళ్తే వాటికి సరైన పత్రాలు చూపించకపోతే సీజ్ చేయాలని అన్నారు. బ్యాంకులకు సరఫరా అయ్యే నిధుల పై కూడా ప్రత్యేక నిఘాబెట్టి అనుమతికి మించిన నగదు సరఫరా కాకుండా చూడాలని అన్నారు. అనుమతులకు మించి లిక్కర్ సరఫరా కాకుండా ఎక్సైజ్ శాఖ తోపాటు నిఘబృందాలు ఫోకస్ చేయాలని అన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల, గరీమా అగ్రవాల్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాస మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లిలో వ్యవసాయ పరికరాల జిఎస్టి తగ్గింపుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు

**రైతుకి చేయూత దేశ ప్రగతికి బాట.**

**రాంపల్లి లో ఘనంగా నిర్వహించిన సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలు.**

**గ్రామ వ్యవసాయ శాఖ అధికారి లోకేష్.**

**తుగ్గలి: ఉదయం న్యూస్**



మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో జిఎస్టి తగ్గింపు పై రైతులకు రైతు సేవ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ తిరుపాలు నాయుడు హాజరై జీఎస్టీ ధరలు ప్రస్తుతం ఉన్న జీఎస్టీ ధరలపై వ్యత్యాసం చూపిస్తూ రైతులకు జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కల్పించారు. గతంలో వ్యవసాయ ట్రాక్టర్లు 12 శాతం జీఎస్టీ ఉంటే ప్రస్తుతం ఐదు శాతానికి తగ్గిందని ఇందువల్ల దాదాపు ఏడు శాతం పొదుపు జరిగిందని అన్నారు. అలాగే ట్రాక్టర్ టూబ్లు టైర్లు,డ్రోన్లు 18 శాతం ఉంటే ప్రస్తుతం ఐదు శాతానికి తగ్గించారని,డ్రిప్ ఇరిగేషన్ స్ప్రింక్లర్లు, వ్యవసాయ యంత్రాలు,తార్పాలిన్ పట్టలు,12 రకాల బయో ఫెర్టిలైజర్స్, పాల క్యాన్లు వంటి వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు పనిముట్లపై 12 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించాలని దీని రైతులందరూ తెలుసుకోవాలని తిరుపాల్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి వ్యవసాయ అధికారి లోకేష్ మాట్లాడుతూ జీఎస్టీ పై రైతులందరూ అవగాహన కల్పించుకోవాలని ఏ ఏ పరికరాల పై ఎంత శాతం జీఎస్టీ తగ్గాయని రైతులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం రైతులకు పాంప్లెట్లు అందజేశారు. ఈ పంచాయతీ కార్యదర్శి పులి శేఖర్,పశు సంవర్ధక శాఖ వంశీ కృష్ణ,సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు,అధికారులు, రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సవాయిగూడెం గ్రామం రామాలయం దేవాలయం లో అమ్మవారి కి పూజలు అభిషేకాలు.

**ఉదయం న్యూస్ వనపర్తి..**



ఘనంగా నిర్వహించడం జరింది ఈరోజు అమ్మ వారు దుర్గ దేవి అవతారం లో ధర్షణం మిచ్చింది దుర్గ అంటే దుర్గములను నశింపజేసేది. దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా దర్శనమిస్తుంది. శక్తి స్వరూపిణి, చెడును సంహరించిన దేవి దుర్గామాత దివ్య ఆశీస్సులు, కరుణాకటాక్షాలతో ప్రజలందరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం నిండాలని, సుఖశాంతులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. ప్రజలందరికీ దుర్గాష్టమి శుభాకాంక్షలు... ఈ కార్యక్రమం లో కార్యక్రమం లో దేగ మహేశ్వర్ రెడ్డి.. మోహనరెడ్డి. మౌనిక. వంశీ రెడ్డి.. వర్ధన్.. మోహన్ కుమార స్వామి (కన్నా )

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



వేంపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ. పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ పాల్గొని, సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి చెంచు,గిరిజన గుడాలలో, మరియు ఇతర కాలనీలలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నగదు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఉదయం ఎర్రగూడూరు గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త. జయసూర్య తో పాటు పాల్గొనడం జరిగింది.

## అలరించిన చిన్నారుల 'దుర్గమ్మ' నృత్య ప్రదర్శనలు




విశాఖపట్నం, అక్టోబర్ 1: దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుగుతున్నాయి. విశాఖపట్నం మహానగరం గాజువాకలో అతిపెద్ద సెలస్ట్ అపార్ట్మెంట్ లో వందలాది మంది నివాసితుల మధ్య దుర్గమ్మ ప్రాశస్త్యాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపేలా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ప్రధానంగా మహిషాసుర మర్ధని, దుర్గమ్మ దశావతారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్వదినాల్లో ఇలాంటి నృత్య రూపకాలు వాడవాడలా ప్రదర్శితమయ్యేలా పెద్దలు శ్రద్ధ వహిస్తే బాగుంటుంది. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు నిర్వాహకులను, చిన్నారులను అభినందించారు.

## "బలిజ మహాశక్తి ముందు జైకొట్టిన ప్రభుత్వం జీఓ మార్పు చరిత్రాత్మకం"



"దొమ్మర కులానికి జీఓ 5 లోని 'గిరి బలిజ' పదాన్ని తొలగించిన రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీఓ 7 విడుదల"ప దొమ్మర కులానికి జారీ చేసిన జీఓ నెంబరు %-% 5లో తప్పుగా వాడిన "గిరి బలిజ" అన్న పదాన్ని వినియోగించకుండా, రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీఓ నెంబరు %-% 7 విడుదల చేసింది. ఈ నిర్ణయం బలిజ సంఘీయుల దీర్ఘకాల పోరాటానికి గొప్ప విజయంగా నిలిచిందిఈ విజయ సాధనలో బలిజ మహాశక్తి %-% సంఘీయుల ఐక్యత, అచంచల దీక్ష, వ్యూహాత్మక పోరాటం ప్రధాన భూమిక పోషించాయి. తెర ముందు %-% తెర వెనుక కృషి చేసిన వ్యూహకర్తలకు, భాగస్వాములందరికీ బలిజ సమాజం తరపున కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు-."జై మహా బలిజ %-% జై శ్రీకృష్ణదేవరాయ" నినాదాలతో బలిజ సంఘీయులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఎఈ విజయం సంఘీయుల ఐక్యతే శక్తి, బలిజ మహాశక్తి సాధించిన చరిత్రాత్మక ఘనతగా నిలిచిపోనుంది
మీ అనుముల శ్రీనివాసులు రిపోర్టర్. నంద్యాల.సెల్ నెంబర్ 7013131096.

## జిల్లా ప్రజలందరికీ దసరా శరన్నవరాత్రులు - విజయదశమి శుభాకాంక్షలు..

**చెడుపై మంచి గెలుపుకు విజయదశమి ఒక శుభ సంకేతం జిల్లా మంత్రులు మరియు జిల్లా కలెక్టర్**

**నంద్యాల అక్టోబర్ 01:-**

ప్రజలంతా ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఈ విజయదశమిని జరుపుకోవాలని జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ లు బుధవారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు విజయదశమి పండుగ పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ విజయదశమి ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపి, రాబోయే రోజుల్లో సాధించే అద్భుత విజయాలకు నాంది పలకాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు డిఐఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, అక్టోబర్ 01**



:-అమ్మవారి అనుగ్రహంతో జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు..చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, జిల్లా సుభిక్షంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## రేషన్ కార్డులను పంపిణీ చేసిన మండలం టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి...

**కొలిమిగుండ్ల అక్టోబర్ 1 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీ వాసులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి బుధవారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నూతన స్మార్ట్ కార్డులను ముద్రించి ప్రజలకు అందజేస్తుందని ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి అన్నారు. అలాగే కోటపాడు గ్రామంలో కూడా లబ్ధిదారులకు టిడిపి సీనియర్ నాయకుడు కోటపాడు శివరామిరెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, మందా విజయ్, గూలి నాగేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బొట్టు స్వామి, టైలర్ వెంకట్రాముడు, మహేశ్వర్ రెడ్డి, ఎర్రగుడి రాజగోపాల్, చిన్న నిమ్మకాయల దస్తగిరి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన మాజీ మంత్రివర్యులు.



వనపర్తి మండలం రాజపేట పెద్దతాండ చెందిన కత్రావత్.రూకాలమ్మ మోతిలాల్ కూతురు కె.మంజుల ఎం.బి.బి.ఎస్ మరియు మోహన్ కుమార్ ఎం.బి.బి.ఎస్ సీట్లు సాధించారు అదేవిధంగా ఈశ్వరమ్మ లక్ష్మయ్య కుమారుడు భానుప్రకాష్ కు లా సీటు సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులను లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, నాయకులు ఎన్ రెడ్డి, మాధవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ధర్మ నాయక్, నారాయణ నాయక్, చిట్యాల రాము, కృష్ణ నాయక్, శంకర్ నాయక్, జయరాములునాయక్, గోపాల్ నాయక్, చందు నాయక్, అశోక్,మాన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల టౌన్ 19 వ వార్డు పొన్నాపురం కాలనీ నందు 19 వార్డ్ టిడిపి ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పంపిణీ చేయడం జరిగింది
ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1 అక్టోబర్ 2025 వ తేదీన నంద్యాల పోన్నాపురం కాలనీలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో
, అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి , ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథరెడ్డి , మున్సిపల్ కమిషనర్ శేషన్న , వెంకట దాసు , మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , పోన్నాపురం కాలనీ , పోన్నాపురం టిడిపి నాయకులు , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమం ,అభివృద్ధి కూటమి ప్రభుత్వ పాలసీ

**రాయచోటి ,అక్టోబర్ 01: (ఉదయం ప్రతినిధి )**



ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ పాలసీనని రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు .బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. బుధవారం ఉదయమేనియోజకవర్గంలోనే లక్కిరెడ్డిపల్లి మండలంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఈ సందర్భంగా మంత్రివర్యులు అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పెన్షన్లు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలుపుతున్నారని తెలియజేశారు.బుధవారం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు..బుధవారం పట్టణంలోనే ఆంధ్రప్రదేశ్ మేదర సంఘం నిర్వహించిన అన్నమయ్య జిల్లా మేదరి సంగం అధ్యక్షులు గుజపనేని వెంకటేశ్వర్లు మరియు నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఈ సందర్భంగా మంత్రి మేదర సంఘం జిల్లా అధ్యక్షులు మరియు నూతన కార్యవర్గ సభ్యులు గజమాలతో ఘనంగాసత్కరించారు.పట్టణంలోనే గాంధీ రోడ్ నందు వెలిసిన శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు అమ్మవారి శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గాష్టమి పండుగను పురస్కరించుకొని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిఈ సందర్భంగా అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి సతి సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రివర్యులు..ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు టిడిపి నాయకులు పాల్గొనే విజయవంతం చేశారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ చిన్నమండెం కస్పాలో కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థులు అక్కడున్న ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని నూతన బోర్ వేయించి,బోరుకు నూతన మోటార్ బిగించి నీటిని విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.పట్టణంలోనే మాసాపేట శ్రీ శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారికి వెండి కిరీటాన్ని మంత్రివర్యులుమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా మాసాపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తరుగు నాగరాజ రుగు మణికుమారి దంపతులు, మరియు కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు అమ్మవారికి వెండి కిరీటాన్ని అందజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. సందర్భంగా అక్కడికి విచ్చేసిన మంత్రివర్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారుఇటీవల రాయచోటిలో వర్షానికి దెబ్బతిన్న మాసాపేట ప్రాంతాలలోని రోడ్ లను రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్లను త్వరలోనే పునరుద్ధరిస్తామని తెలిపారు.
భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికారిక యంత్రాంగం ఎల్లప్పుడూ జాగ్రత్తగా పనిచేయాలని మంత్రి మండిపల్లి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపాలిటీ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.పట్టణంలోనే లక్ష్మీ హాల్ దగ్గర గల విస్డం కింగ్స్టన్ హైస్కూల్ చైర్మన్ ఆరిఫ్ ఉల్లా ఖాన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇవాళ వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి మరియు టిడిపి మైనార్టీ నాయకుడు అన్వర్ భాష పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి

# ఆకట్టుకున్న బుట్టబొమ్మ బొమ్మల కొలువు






**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

స్థానిక శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గత 11 రోజులుగా సెప్టెంబర్ 20 నుండి జరుగుతున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఈ బి ఎస్ బి జాతీయస్థాయి ఎన్సిసి క్యాంపులో భాగంగా బుట్ట బొమ్మ బొమ్మల కొలువు ఎక్స్పో మరియు ఎగ్జిబిషన్ ఆసక్తిదాయకంగా సాగింది. బీహార్ జార?ండ్ నుండి వచ్చినటువంటి క్యాడెట్ ఇక్కడ ప్రదర్శించిన కొండపల్లి, ఏటికొప్పాక, ధర్మవరం తదితర ప్రాంతాల నుండి సేకరించిన పురాతన సాంప్రదాయ బొమ్మల కొలువు మరియు ప్రదర్శనను తిలకించడమే కాకుండా కొనుగోలు కూడా చేశారు. ఈ బొమ్మల కొలువును ఎక్స్పోన్ నిర్వహించిన శ్రీమతి లావణ్య రామకృష్ణ విద్యాసంస్థల పూర్వ విద్యార్థి. నంద్యాల పట్టణంలో బుట్టబొమ్మ షాపును నిర్వహిస్తూ ఒక కొత్త తరం ఎంటర్ప్రెన్యూర్ తో ముందుకు వెళ్తున్న లావణ్యను కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ విద్యా సంస్థల అధినేత చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 11 రోజులుగా జరుగుతున్న జాతీయస్థాయి ఎన్సిసి క్యాంపులో భాగంగా ఈ బొమ్మల కొలువు బుట్టబొమ్మ ఎక్స్పో ప్రారంభిస్తూ ఎంత ఆసక్తిగా శ్రీమతి లావణ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి అభినందనలు తెలియజేస్తూ ప్రాచీన కళలు ఉట్టిపడే విధంగా మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ధర్మవరం, కొండపల్లి, ఏటికొప్పాక నుండి సేకరించిన బొమ్మల కొలువు మరియు కొనుగోలు ఎక్స్పో క్యాంపుకు హాజరైన 500 మంది ఎన్సీసీ క్యాడేట్స్ తిలకించడమే కాకుండా కొనుగోలు కూడా చేశారు. ఇలాంటివారిని మనమందరము ప్రోత్సహించాలి అని వీలైతే నంద్యాల పట్టణంలో టిటిడి కళ్యాణ మండపం రోడ్డు వందేమార్ట్ పక్కన ఉన్న బుట్ట బొమ్మ ఎక్స్పో షాపును కూడా సందర్శించి ప్రోత్సహించాలని అన్నారు. బీహార్ జార?ండ్ నుండి వచ్చిన ఎన్సీసీ కాడేట్స్ భారీ ఎత్తులో బొమ్మలను కొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి లావణ్య మాట్లాడుతూ క్రొత్త తరహా ఎంటర్ప్రెన్యూర్ లో మాలాంటి వాళ్లను ప్రోత్సహిస్తున్న రామకృష్ణారెడ్డి సారుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్సిసి క్యాంపులో కార్యక్రమాలు ఎక్కువగా ఉండడం సమయం లేకపోయినా కూడా సమయాన్ని కల్పించుకొని ఈ ఎక్స్పో కార్యక్రమాన్ని నిర్వహించానని ఇందుకు అవకాశం కల్పించిన రామకృష్ణ రెడ్డి సార్ కు ఎన్సిసి గ్రూప్ కమాండర్ కాల్నెల్ అలోక్ త్రిపాఠి మరియు కాల్నెల్ జోబి ఫిలిప్ లెఫ్టినెంట్ కాల్నెల్ శ్రీ ప్రియ మేడం తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రూప్ కమాండర్ కాల్నెల్ అలోక్ త్రిపాఠి ఎన్సిసి సిబ్బంది అందరూ ఈ బుట్ట బొమ్మ ఎక్స్పోను ఆసక్తిగా తిలకించారు. అవకాశము ఉన్న వాళ్ళందరూ కొనుగోలు చేశారు.
ఈ కార్యక్రమంలో ఎన్సిసి సిబ్బంది ఎన్సిసి పి ఐ స్టాఫ్ ఎన్సిసి క్యాడెక్స్ పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి నీ దర్శించుకున్న ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ , రితీష్ రెడ్డి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**





మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న శరన్నవ రాత్రుల మహోత్సవాల సందర్భంగా బుధవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ రితిష్ రెడ్డి దర్శించుకున్నారు. వీరికి అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు, కార్యదర్శి సుంకు సురేష్ బాబు, కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు యాదాళ వెంకటసుబ్బయ్య పూర్ణకుంభంతో మేళ్ల తాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఘనంగా శాలువాతో సన్మానించారు. అలాగే చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి నీ మైదుకూరు మార్కెట్ యాడ్ చైర్మన్ ఏపీ రవీంద్రాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు పోలిరెడ్డి, సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, తెలుగుదేశం నాయకులు పూజ శివయ్య యాదవ్, మేకల సుధాకర్, శీలం నరసింహ గౌడ్, అమ్మవారి శాల యువజన కమిటీ దుగ్గిశెట్టి గురవయ్య, మాకం సుధాకర్ తదితరులు ఉన్నారు.

# దేశంలోనే ఎపి పాఠశాలలు ముందుండాలి

**విద్యలో నెంబర్‌వన్ చేయడమే నా లక్ష్యం**

**అందుకే ఛాలెంజ్‌గా విద్యాశాఖను చేపట్టా**

**వీఆర్ స్కూల్ ప్రారంభోత్సవంతో మంత్రి లోకేశ్**



నెల్లూరు: ఎపిలో స్కూళ్లను భారతేధంలోనే నంబర్‌వన్‌గా నిలుపుతానని విద్యాశాఖ మంత్రి లోకేశ్ అన్నారు. స్కూళ్లను ఆధునీకరించి, విద్యాను అందరికీ అందించాలన్న లక్ష్యంతో తాను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నానని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకునేటప్పుడు.. కష్టమైన శాఖ ఎందుకు తీసుకున్నారని చాలా మంది నన్ను అడిగారు. పవిత్రమైన బాధ్యతతో స్వీకరించిన పనిని ఇష్టంగా చేస్తున్నా. ప్రైవేటు- పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నా. యూనిఫామ్‌లు, మౌలిక సదుపాయాలతో పాటు- అన్నింటిని మెరుగుపరిచాం. ప్రపంచంతో పోటీ-పడేలా విద్యార్థులకు మెరుగైన సాంకేతికత అందిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు.

భూమి కంటే ఎక్కువుగా మన భారం మోసేది అమ్మ అని.. అందుకే తల్లికి వందనం పేరుతో తల్లిని గౌరవిస్తూ ముందుకు వెళుతున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. జిల్లాలోని వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను చూస్తే దేవుళ్లు గుర్తొస్తారని తెలిపారు. 150 ఏళ్ల చరిత్ర ఉన్న వీఆర్ పాఠశాల ఆరు నెలలు కిందట ఘోరమైన పరిస్థితి చూస్తే చాలా ఆశ్చర్యపడ్డానని... ఇప్పుడు చూసి అసూయపడుతున్నట్లు- చమత్కరించారు. చాలా చక్కగా మంత్రి నారాయణ వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని అభినందించారు. నెల్లూరులోనే ఇలాంటి అత్యాధునిక స్కూల్ ఎక్కడా లేదని... అందుకే ఇక్కడ చేరామని పిల్లలు చెబుతున్నారన్నారు. సౌత్ ఇండియాలో ఇన్ని వసతులు ఉన్న స్కూల్ మరొకటి ఉండదేమో అని చెప్పుకొచ్చారు. మంత్రి నారాయణ, ఆయన కుమార్తె శరణి చేసిన కృషి చాలా గొప్పదని మంత్రి కొనియాడారు. రాష్ట్రంలో పేద కుటుంబమే ఉండకూడదని... ప్రతీ ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని సీఎం చంద్రబాబు 4 తీసుకొచ్చారని తెలిపారు. మంగళగిరిలో ఓడిపోయినప్పుడు బాధపడ్డానని.. కానీ గెలవాలనే లక్ష్యంతో కష్టపడి, అత్యధిక మెజార్టీతో గెలుపొందానని వెల్లడించారు. అందరూ వద్దన్నా కూడా కష్టమైన విద్యాశాఖ తీసుకున్నానని తెలిపారు. ఘన చరిత్ర ఉన్న వీఆర్ హైస్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గాయకుడు ఎస్పీ బాలు వంటి వాళ్లు ఈ పాఠశాలలోనే చదివారని గుర్తు చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటి వాళ్లు ఇదే పాఠశాల నుంచి వచ్చారన్నారు. మూతబడిన ఈ హైస్కూల్‌ను తిరిగి తెరిపించిన ఘనత మంత్రి నారాయణదే అన్నారు. నెల్లూరులో వీఆర్ మోడల్ పాఠశాలను లోకేశ్ ప్రారంభించారు. తరగతి గదులను, డిజిటల్ విద్యావిధానాన్ని, లైబ్రరీలో పుస్తకాలను లోకేశ్ పరిశీలించారు. ప్రతి తరగతి గదిలోని విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో క్రికెట్, వాలీబాల్ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా తీసుకొని పాఠశాల ప్రారంభానికి నారాయణ తీవ్రంగా కృషి చేశారన్నారు. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు పాఠశాలను తాను దత్తత తీసుకున్నట్లు- చెప్పారు. పట్టుదల, క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చన్నారు. సవాళ్లను స్వీకరించేందుకు అలవాటు పడాలని చెప్పారు. గత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఓడిపోయా.. కసిగా పనిచేశా. ఐదేళ్లు కష్టపడ్డా.. దాని ఫలితమే ఎప్పుడూ రాని మెజారిటీతో గెలిచానని అన్నారు. అంతకుముందు పీ4 కార్యక్రమానికి ముందుకొచ్చిన పొంగూరు శరణి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డిని లోకేశ్ సత్కరించారు. వీఆర్ స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'వీఆర్' హైస్కూల్ పేరు మార్చడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. వీఆర్ విద్యా సంస్థలు తమ కుటు-ంబ పర్యవేక్షణలోనే ఉన్నాయని, స్కూల్ అభివృద్ధికి మున్సిపల్ మంత్రి సహకరిస్తే కార్పొరేషన్ స్కూల్ అవుతుందా? అని ప్రశ్నించారు.

గత వైకాపా ప్రభుత్వం కక్షతో మేనేజింగ్ కమిటీ- అధ్యక్ష పదవి నుంచి నన్ను తొలగించింది. వీఆర్ హైస్కూల్‌లో మున్సిపల్ కార్పొరేషన్ అనే పదం తొలగించాలి. కార్పొరేట్ విద్యా సంస్థగా మారిస్తే ఇబ్బందులు వస్తాయి. మంత్రి నారాయణ ప్రభుత్వ బడులను దత్తత తీసుకోవాలి. విద్యా సంస్థల ద్వారా ఎదిగాకే మంత్రి నారాయణ రాజకీయాల్లోకి వచ్చారు.

# మహిళా స్వయంసహాయక గ్రూపుల బీమా

**ప్రమాద బీమాపథకం పొడిగిస్తూ ఉత్తర్వులు**



హైదరాబాద్: మహిళా స్వయం సహాయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది.ప్రమాదవశాత్తూ మరణించిన ఎస్‌హెచ్‌జి సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో ఎస్‌హెచ్‌జిలో మహిళలు చేరుతున్నారు. ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేపథ్యంలోనే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు- పొడగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి

**మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**

అనంతపురం: ఏపీలో ఎక్కడా లేని విధంగా ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. సోమవారం ఉరవకొండలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించేందుకు జనవరి ఒకటోవ తేదీన తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తుచేశారు. పనులు పూర్తి చేసి ప్రాజెక్ట్‌ని నేడు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

రూ.22కోట్లతో కేవలం ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తిచేశామని తెలిపారు. ఆరోజే తాను చెప్పానని.. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు. ఈ రోజు ఏన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించానని చెప్పుకొచ్చారు. వైసీపీ నేత వై. విశ్వేశ్వర్ రెడ్డి ఒక అసమర్థుడని చెప్పడానికి ఇదే నిదర్శనమని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

**రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి**

**డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు**

లక్నో: ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ - గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి.

ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# నీ కొడుకు అయితే ఇలాగే చేసే వాడివా?

**భగవంతుడిని ప్రశ్నిస్తూ యువకుడి సూసైడ్ నోట్**



సిరిసిల్ల,: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముదిరాజ్ వీధికి చెందిన దీటి రోహిత్ (23) అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు ముందు రోహిత్ ఓ సూసైడ్ నోట్ రాసి ఉంచాడు. అందులో అతను వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న బాధలు, విఫలమైన ఆశల గురించి విచారం వ్యక్తం చేశాడు. 'నీ కొడుకు అయితే వాని తలరాత ఇలానే రాస్తావా?' అంటూ భగవంతుడిని ప్రశ్నిస్తూ వ్రాసిన వాక్యం, నోటులోని కేంద్ర బిందువుగా నిలిచింది. ఈ మాటలు అతని జీవితంలోని నొప్పిని, అసహనాన్ని చాటిచెప్పుతున్నాయి. నా కలలు కూలిపోయాయి...అని.. ఆత్మహత్యా లేఖలో రోహిత్ పేర్కొన్నాడు.. జీవితం పట్ల గల ఆశలు తారుమారైనట్టు- తాను చెబుతున్నాడు. తాను పలు ప్రయత్నాలు చేసినా జీవితం విజయవంతంగా సాగలేదని, జీవించడానికంటే చనిపోవడమే తక్కువ నొప్పిగా అనిపిస్తోందని రాసుకున్నాడు. సూసైడ్ నోట్ చివర్లో తన తుది కోరికను కూడా వ్యక్తం చేశాడు. తన మృతదేహాన్ని వారణాసి (కాశీ) ఘాట్‌లలో దహనం చేయాలని కోరుకున్నాడు. ఈ వాక్యం అతని ఆధ్యాత్మికత, అంతిమ శరణాగతి పట్ల ఉన్న గౌరవాన్ని చూపిస్తుంది. ఇక.. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రాథమికంగా ఇది వ్యక్తిగత కారణాలతో తీసుకున్న నిర్ణయంగా భావిస్తున్నప్పటికీ, మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వేములవాడలోని యువతలో తీవ్ర కలకలాన్ని రేపింది. ఒక విద్యావంతుడు యువకుడు ఈ స్థాయిలో మానసికంగా విసిగిపోవడం చర్చనీయాంశమైంది. మానసిక ఆరోగ్యంపై సమాజం ఇంకా స్పష్టమైన చైతన్యం కలిగి ఉండాలన్న అవసరం స్పష్టమవుతోంది.

# గవర్నర్ పర్యటనతో పలువురు విద్యార్థి నేతల అరెస్ట్

వరంగల్: తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం వరంగల్ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా కొంత ఉద్రిక్తత ఏర్పడింది. కాకతీయ యూనివర్సిటీ- 23వ స్నాతకోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నేతలను ముందస్తుగా వరంగల్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. గవర్నర్ పర్యటనను అడ్డుకుంటారన్న అనుమానంతో ఆదివారం అర్ధరాత్రి పలువురు విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేశారు. వారిని కాకతీయ యూనివర్సిటీలోని పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేయడంతో వరంగల్ జిల్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మీడియాతో మాట్లాడారు. తమను అక్రమంగా నిర్బంధించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మామిడి రైతులకు ప్రభుత్వం అండ

**కొనుగోళ్లు చేసేలా పలు కంపెనీలకు ఆదేశం**



అమరావతి: మామిడి కొనుగోలుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు నష్టం జరక్కుండా కొనుగోళ్లకు చర్లు చేపట్టింది. ఇందులో భాగంగా మామిడి కొనుగోళ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిరోజూ సమీక్షిస్తున్నారు. ఇందుకోసం మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లను ముఖ్యమంత్రి ఏర్పాటు- చేశారు. 50వేల మందికి పైగా రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకున్నారు. రైతుల నుంచి పర్లే, ఆగ్రో, కోకోకోలా, పెప్సీ వంటి సంస్థలు.. మామిడి కొనుగోలు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మామిడి రైతులను ఆదుకునేందుకు రూ.130 కోట్లు విడుదల చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు మామిడి రైతుల విషయంలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో కేజీ రూ.12 చెల్లించి కొనుగోళ్లు చేస్తున్నారు. ఇప్పటి వరకూ చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 3,08,261 మెట్రిక్ టన్నుల మేర మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్ల వారు కొనుగోలు చేశారు. మొత్తంగా ఈ సీజన్‌లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర మామిడి ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు చేశారు.

ర్యాంపులు , మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయాలు జరిగాయి. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు అయ్యాయి. మామిడి రైతులకు అండగా ఉన్నామని మంత్రిఅచ్చన్నాయుడు

# తెలంగాణలో బిఆర్ఎస్‌కు దిక్కులేదు

**అందుకే సెంటిమెంట్ రెచ్చగొట్టే యత్నం**

**కెటిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్**



హైదరాబాద్: తెలంగాణలో ఇక పుట్టగతులు లేవని గ్రహించిన బిఆర్ఎస్ మరోమారు సెంటిమెట్ అస్త్రంతో ప్రజలను రెచ్చగొట్టే పనిలో పడిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ విలవిల్లాడుతోందని అన్నారు. దీంతో దిక్కుతోచక సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. అయితే భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అసభ్య పదజాలంతో తిడుతూ మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. మంత్రిగా పనిచేసిన వ్యక్తికి మాట్లాడే తీరు రాకపోతే ఎలా అన్నారు. తిట్ల దండకం మేమూ చేయగలమని అన్నారు.

## తోటలో దాచిన గంజాయి పట్టివేత

భద్రాచలం:అశ్వరావుపేట, దమ్మపేట మండలాల సరిహద్దు గ్రామమైన అచ్యుతాపురం సమీపంలోని ఓ ఆయిల్ పామ్ తోటలో సోమవారం ఉదయం భారీగా గంజాయి ప్యాకెట్లను పట్టుకున్నారు. రవాణాకు సిద్ధం చేసి దాచిటనట్లుగా గుర్తించారు. పక్కా సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. ఆయిల్‌పామ్ తోటను ఆనుకొని ఉన్న పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి 44 ప్యాకెట్ల గంజాయిని దాచి ఉంచాడు. ఆదివారం రాత్రి భారీగా వర్షం కురవడంతో.. కాలువలో ప్యాకెట్లు పైకి తేలాయి. ఉదయాన్నే తోటలోకి వచ్చిన యజమాని పంట కాలువలో ప్యాకెట్లను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అశ్వరావుపేట సీఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్యాకెట్లు- అక్కడికి ఎలా వచ్చాయి? ఎవరు తీసుకువచ్చారు అనే అంశాలపై విచారణ సాగిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ.50 లక్షలు ఉంటుందని తెలిపారు.

## చిన్నారి హత్యను ఛేదించిన పోలీసులు

జగిత్యాల: జగిత్యాల జిల్లా కోరుట్లలో చిన్నారి హితీక్ష (5) హత్య కేసులో మిస్టరీ వీడింది. చిన్నమ్మ మమతనే చిన్నారిని హతమా÷-చినట్లు పోలీసులు నిర్ధరించారు. తోడికోడలిపై కోపంతోనే ఐదేళ్ల చిన్నారి గొంతు కోసి ప్రాణాలు తీసినట్లు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని బాత్రూమ్‌లో పడేసినట్లు- గుర్తించారు. నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కోరుట్లలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కొద్దిసేపటి తర్వాత సమీపంలోని ఓ ఇంటి స్నానాల గదిలో విగతజీవిగా కనిపించడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. మొదట ఆ ఇంటి యజమానిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అతడికి ఫోన్ చేయగా తాను వరంగల్ జిల్లాలో ఉన్నట్లు- చెప్పారు. స్థానికంగా ఉన్న వారే హత్యకు పాల్పడి ఉండచ్చన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి 11 గంటలకు ఎస్పీ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని వేకువజామున

4 గంటల వరకు క్షుణ్ణంగా పరిశీలించారు. మృతురాలి ఇంటి వద్ద ఉన్న ఓ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు జరిపారు. జాగిలాలు ఘటనా స్థలం నుంచి చిన్నమ్మ ఇంటికే వెళ్లి ఆగాయి. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు చిన్నారిని ఆమె చిన్నమ్మే హత్య చేసినట్లు నిర్ధరించారు.

## యువతని చంపి యువకుడి ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్: ప్రేమ వ్యవహారం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. తనను దూరంగా పెడుతోందన్నకోపంతో యువతని ప్రేమికుడు కత్తితో దారుణంగా హత్యచేశాడు. అనంతరం తనూ కత్తితో కోసుకున్నాడు. ఈ ఘటనలో యువతి ప్రాణాలు కోల్పోగా.. యువకుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం పీఎస్ పరిధిలోని బండ్లగూడ బాలాజీ నగర్‌లో యువతి రమ్య (23) కుటుంబసభ్యులు 8 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. రమ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గత మూడేళ్లుగా ఆ యువతి, ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో వారి వివాహానికి యువతి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం యువతి తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ప్రవీణ్.. రమ్య ఇంటికి వచ్చాడు. పనులు ముగించుకొని యువతి తల్లిదండ్రులు ఇద్దరూ భోజనానికి ఇంటికి వచ్చే సరికి రమ్య, ప్రవీణ్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ప్రవీణ్ కొన ఊపిరితో ఉండడంతో బీరంగూడలోని ప్రైవేటు- ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీ-మ్ సాయంతో వివరాలు సేకరించారు. యువతిని హత్య చేసిన అనంతరం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? ఇంకేమైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# తప్పులు లేకుండా ఓటర్ల జాబితా

**బూత్‌లెవల్ అధికారులతో బాధ్యత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్**

విజయవాడ: దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ స్థాయి అధికారులదే కీలక పాత్ర అని పశ్చిమ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రవీందర్రావు అన్నారు.

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, చీఫ్ ఎలక్టరల్ అధికారి, ఆదేశాల మేరకు సోమవారం 79-విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు నగరంలోని పొట్టి శ్రీరాములు చల వాది ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించే శిక్షణా తరగతులను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్వో) ఏ రవీందర్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు దోషరహిత ఓటర్ల జాబితా కీలకమన్నారు.18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయాలని ,ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు లో ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలన్నారు. జాబితాలో మరణించినవారు, వలస వెళ్లిన వారి ఓట్ల తొలగింపు కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఒకటికి రెండుసార్లు పూర్తిస్థాయి విచారణ అనంతరమే నిబంధన ల ప్రకారం చర్యలు తీసుకోవలసి ఉంటు-ందన్నారు. జాబితా రూపొందించడంలో ఎన్నికల నియమావళి పాటించవలసి ఉంటు-ందని అన్నారు. రోజుకు 50 మంది బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఇఆర్వో ఏ. రవీంద్ర రావు అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి షేక్. ఇస్మాయిల్ , బిఎల్ ఓలు హాజరయ్యారు.

## జ్యోతి మల్హోత్రాకు కేరళ రాచమర్యాదలు

తిరువనంతపురం: పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన వార్త మరోసారి జాతీయ స్థాయిలో రచ్చ చేస్తోంది. కేరళ రాష్ట్రంలో ఆమెకు రాచమర్యాదలు జరిగినట్లు-గా తాజాగా ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కేరళను ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించడానికి ఎంపిక చేసిన 41 మంది ప్రభావశీలుల జాబితాలో జ్యోతి కూడా ఉండడం విశేషం. కేరళ ప్రభుత్వం ఆమెకు నిధులు సమకూర్చినట్లు-గా ఆర్టీఐ విచారణలో వెల్లడైంది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమె పాకిస్థాన్‌కు గూఢచర్యగా పని చేసినట్లు-గా గుర్తించారు.

# 'కాంతార 1' కోసం ప్రభాస్..



కన్నడ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ ' కాంతార చాప్టర్ 1 '. ఇది 'కాంతార' చిత్రానికి ప్రీక్వెల్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. పేరుకి కన్నడ మూవీ అయినప్పటికీ తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లోనూ మంచి క్రేజ్ ఉంది. కాంతార బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించడంతో, ఇప్పుడు దాని ప్రీక్వెల్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటి వరకూ రిలీజ్ చేసిన పోస్టర్లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దసరా కానుకగా థియేటర్లలోకి రాబోతున్న ఈ మూవీ ప్రమోషన్స్ లో రెబల్ స్టార్ ప్రభాస్ కూడా భాగం అవుతున్నారు.

'కాంతార 1' సినిమా అక్టోబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో మేకర్స్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇందులో భాగంగా ట్రైలర్ లాంచ్ కు డేట్ ఫిక్స్ చేశారు. అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ మూవీ ట్రైలర్ ను సెప్టెంబర్ 22న రిలీజ్ చేయనున్నారు. హిందీ ట్రైలర్ ను హృతిక్ రోషన్.. తమిళ్ వెర్షన్ ను శివ కార్తికేయన్.. మలయాళ ట్రైలర్ ను పృథ్వీరాజ్ సుకుమారన్ చేతుల మీదుగా విడుదల చేయనున్నారు. తెలుగు ట్రైలర్ ను ప్రభాస్ రిలీజ్ చేస్తారని ప్రకటించారు. "ఒక లెజెండ్ గర్జన రెబల్ స్టార్ శక్తితో కలిసినప్పుడు.. 'కాంతార చాప్టర్ 1' తెలుగు ట్రైలర్‌ను లెజెండరీ రెబల్ స్టార్ ప్రభాస్ విడుదల చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ గర్జన ప్రతిధ్వనిస్తుంది. వేచి చూస్తూ ఉండండి" అని చిత్ర బృందం పోస్ట్ పెట్టింది.




# మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్..



భారతీయ సినీ రంగంలో అత్యున్నత గౌరవంగా భావించే పురస్కారం 'దాదాసాహెబ్ ఫాల్కే'. 2023 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్‌కు ప్రకటించింది. నాలుగున్నర దశాబ్దాలుగా భారతీయ చిత్ర పరిశ్రమలకు ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుతో సత్కరించనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసారశాఖ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. భారతీయ చలన చిత్రరంగానికి మోహన్‌లాల్ ఆదర్శవంతమైన సేవలను అందించారని.. ఆయన అద్భుతమైన ప్రతిభ, కృషి, పట్టుదల సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కేంద్ర సమాచార శాఖ కొనిడియాడింది. సెప్టెంబరు 23న ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపింది. "దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఎంపిక కమిటీ సిఫార్సు మేరకు, శ్రీ మోహన్‌లాల్‌కు ప్రతిష్టాత్మకమైన 'దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు-2023'ని ప్రదానం చేయనున్నట్లు భారత ప్రభుత్వం సంతోషంగా ప్రకటిస్తోంది. మోహన్‌లాల్ అద్భుతమైన సినీ ప్రయాణం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. భారతీయ సినిమాకు ఆయన చేసిన అద్భుతమైన కృషికి గాను దిగ్గజ నటుడు, దర్శకుడు, నిర్మాతను సత్కరించబోతున్నాం. ఆయన అసమాన ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞ, అవిశ్రాంత కృషి ఇండియన్ సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ప్రమాణాన్ని నెలకొల్పాయి. సెప్టెంబర్ 23న జరిగే 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నాం" అని పేర్కొన్నారు.

# 'ఇడ్లీ కొట్టు' సెంటిమెంట్..



'రాయన్', 'కుబేర' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లు అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్.. ఇప్పుడు 'ఇడ్లీ కడై' అనే చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యారు. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నిత్యా మేనన్ హీరోయిన్ గా నటించారు. 'తిరు' తర్వాత వీరిద్దరూ కలిసి నటించిన చిత్రమిది. అరుణ్ విజయ్, సత్యరాజ్, షాలినీ పాండే, సముద్రఖని, రాజ్ కిరణ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దసరా కానుకగా అక్టోబర్ 1న విడుదల కానుంది. 'ఇడ్లీ కొట్టు' పేరుతో తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ట్రైలర్ ను లాంచ్ చేశారు. టైటిల్ కు తగ్గట్టుగానే ఇడ్లీ కొట్టు చుట్టూ అల్లుకున్న ఎమోషనల్ స్టోరీతో ఈ సినిమా రూపొందినట్లు తెలుస్తోంది. ఈ ట్రైలర్ మీరూ చూసేయండి.

# ఉంటామో పోతామో అర్థం కావట్లే



పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సినిమా మరో ఐదు రోజుల్లో థియేటర్లలోకి రాబోతోంది. ఇప్పటికే తెలంగాణాలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేశారు. ఆన్ లైన్ లో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఇలా ఓపెన్ చేశారో లేదో అలా సోల్డ్ అవుట్ అయిపోతున్నాయి. ఈ చిత్రంపై అంచనాలు ఏ స్థాయిలో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెండు తెలుగు రాష్ట్రాల సినీ అభిమానులు ఓజీ ఫీవర్‌తో ఊగిపోతున్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ మాత్రమే కాదు, సెలబ్రిటీలు కూడా ఈ సినిమా కోసం ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు. టాలీవుడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ తాజాగా ఈ మూవీపై ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. సినిమా విజయ దశమి కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అయితే అప్పటి వరకూ ఆగలేకపోతున్నానని సిద్ధు జొన్నలగడ్డ ఎక్స్ లో ట్వీట్ చేశారు. "ఓజీ హైప్‌కి హెల్త్ అప్‌సెట్ అయ్యేలా ఉంది. 25వ తేదీ వరకూ మేము ఉంటామో పోతామో అర్థం కావట్లేదు. ఇప్పుడే ఇలా ఉంటే 25 తర్వాత పరిస్థితి ఏంటో. పవన్ కళ్యాణ్ గారు, యే పవన్ నహీ.. ఆంధీ హై" అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పోస్టర్ షేర్ చేస్తూ, చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ అందజేశారు. ఇండస్ట్రీ జనాలు సైతం ఈ సినిమా కోసం ఎంతగా ఎదురు చేస్తున్నారనేది ఈ పోస్ట్ చూస్తే అర్థమవుతోంది.

సోషల్ మీడియాలో పెద్దగా యాక్టీవ్ గా ఉండని సిద్ధు జొన్నలగడ్డ.. ఈ మధ్యనే ట్విట్టర్ ఎక్స్ లో అకౌంట్ ఓపెన్ చేశారు. రోజుకొక పోస్ట్ పెడుతూ నెట్టింట యాక్టీవ్ గా ఉండే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు సినిమా కోసం తాను ఎంత ఉత్సాహంగా ఎదురు చేస్తున్నారనేది తెలిపారు. మరోవైపు ప్రస్తుతం అతను నటిస్తున్న 'తెలుసు కదా' చిత్రాన్ని కూడా ప్రమోట్ చేసుకుంటున్నారు. అలానే సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందుతున్న 'బ్యాడాస్' మూవీకి క్యాస్టింగ్ కాల్ ఇస్తూ ఓ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే.

# కల్ట్ క్లాసిక్ మూవీ రీ-రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన నాగార్జున

తెలుగు సినిమా చరిత్రను మార్చేసిన 'శివ' చిత్రం మళ్ళీ థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమైంది. నాగార్జున హీరోగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా నవంబర్ 14న విడుదల కానుంది. అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా ఈ ప్రకటన చేశారు. మూడున్నర దశాబ్దాల తర్వాత ఈ కల్ట్ క్లాసిక్ మూవీని బిగ్ స్క్రీన్‌పై చూడడానికి ప్రేక్షకులు ఎంత ఆసక్తిగా ఉన్నారో చూడాలి.


తెలుగు సినిమా స్థితి గతుల మార్చేసిన సినిమాలలో 'శివ' ఒకటి. ఇప్పటికీ టాలీవుడ్ గురించి మాట్లాడుకోవాల్సి వస్తే.. శివకి ముందు, శివ తర్వాత అని అంటుంటారు. అప్పటి వరకూ ఒక మూస ధోరణిలో వెళ్తున్న సినీ ఇండస్ట్రీకి కొత్త బాటలు వేసిన సినిమా ఇది. మేకింగ్, టేకింగ్, యాక్షన్, సౌండింగ్.. ఇలా ప్రతీ అంశంలో ఈ చిత్రం న్యూ ట్రెండ్ క్రియేట్ చేసింది. 1989లో రిలీజైన ఈ చిత్రం ఎన్నో సంచలనాలకు కేంద్ర బిందువుగా మారింది. అలాంటి కల్ట్ క్లాసిక్ మూవీ ఇప్పుడు మరోసారి థియేటర్లలో అలరించడానికి రెడీ అయింది.

కింగ్ అక్కినేని నాగార్జున హీరోగా రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో 'శివ' సినిమా తెరకెక్కింది. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో రూపొందిన ఈ చిత్రంలో అమల హీరోయిన్ గా నటించారు. రఘువరన్ విలన్ పాత్ర పోషించారు. బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన ఈ మూవీ.. 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో విడుదల కానుంది. 4 ఫార్మాట్ లోకి మార్చి సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇప్పటికే రీ-రిలీజ్ కు సంబంధించిన టీజర్ ను లాంచ్ చేసిన నాగ్.. తాజాగా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. ('శివ' రీ-రిలీజ్.. మరోసారి ట్రెండ్ సెట్ చేస్తున్న నాగార్జున)

దివంగత లెజండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు జయంతి (సెప్టెంబర్ 20) సందర్భంగా 'శివ' రీరిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. "నా తండ్రి ఏఎన్నార్ బర్త్ డే సందర్భంగా, ఇండియన్ సినిమాని షేక్ చేసిన చిత్రాన్ని మళ్ళీ థియేటర్లను షేక్ చేయడానికి తిరిగి తీసుకొస్తున్నామని ప్రకటిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. అన్నపూర్ణ స్టూడియోస్, రామ్ గోపాల్ వర్మ పాత్ బ్రేకింగ్ మూవీ 'శివ' 4 నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్ రీ-రిలీజ్ కానుంది. బిగ్ స్క్రీన్‌లపై డాల్బీ అట్మాస్ సౌండ్‌తో కల్ట్ క్లాసిక్ మూవీని ఎక్స్ పీరియన్స్ చేయండి" అని నాగార్జున సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్ పంచుకున్నారు.

'శివ' రీరిలీజ్ డేట్ పై డైరెక్టర్ ఆర్జీవీ స్పందిస్తూ.. "హే నాగార్జున.. ఇది పిల్లల సినిమా కాదు కానీ, చిల్డ్రన్స్ డే రోజున తిరిగి వస్తుండటం వల్ల చాలా మంది పిల్లల ముఖాలలో ఆనందం కనిపిస్తుంది" అని ట్విట్టర్ లో పోస్ట్ పెట్టారు. 'శివ' సినిమాని 4ఫార్మాట్ లోకి ఛేంజ్ చేయడానికి అన్నపూర్ణ స్టూడియోస్ టీమ్ చాలా కష్టపడినట్లు తెలుస్తోంది. పాత రీల్స్ తీసుకొచ్చి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీ సాయంతో వాటిని డిజిటిలైజ్ చేశారు. కొత్త సినిమా మాదిరిగా డాల్బీ అట్మాస్ సౌండ్‌తో ప్రింట్ రెడీ చేశారు. ఒకప్పుడు టాలీవుడ్ లో ట్రెండ్ చేసిన ఈ చిత్రం.. మూడున్నర దశాబ్దాల తర్వాత ఆడియన్స్ కి ఎలాంటి అనుభూతి పంచుతుందో చూడాలి.

# బుకింగ్స్ ఓపెన్.. బాక్సాఫీస్ రచ్చరచ్చే!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సెప్టెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. సుజిత్ దర్శకత్వం, డీవీవీ దానయ్య నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రానికి భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్ ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయినట్టు నిర్వాహకులు ప్రకటించారు. అభిమానులు ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం ఇప్పటికే ట్రెండ్ అవుతోంది.

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం చుట్టూ అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ సినిమాకు యువ దర్శకుడు సుజిత్ దర్శకత్వం వహిస్తుండగా ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్‌బస్టర్ అందించిన డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్లు, గ్లింప్స్, పోస్టర్లు పవర్‌స్టార్ అభిమానుల్లో భారీ ఆసక్తి రేపాయి. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ చిత్రానికి సంబంధించి తాజాగా అదిరిపోయే న్యూస్ బయటికొచ్చింది. హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో ఓజీ అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ అప్‌డేట్ బయటకు రాగానే పవన్ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లతో వైరల్ చేస్తున్నారు.. సినిమాని తొలిరోజే చూడాలన్న ఉత్సాహంతో చాలామంది టిక్కెట్లు బుక్ చేసుకుంటున్నారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటిస్తుండగా ఆయన సరసన కన్మణి అనే పాత్రలో ప్రియాంక మోహన్ నటిస్తోంది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, ప్రకాష్‌రాజ్ తదితరులు నటిస్తున్నారు. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు ఇప్పటికే ట్రెండింగ్‌లో ఉండి సినిమాపై మరింత హైప్‌ను పెంచాయి. మన దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ఓజీకి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ప్రీమియర్ షో టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి.

# ఆస్కార్ ఎంట్రీ కోసం











98వ అకాడమీ అవార్డ్స్ (ఆస్కార్స్) కోసం భారతదేశం తరపున 'హోమ్ బౌండ్' అనే హిందీ చిత్రాన్ని అఫీషియల్ ఎంట్రీగా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇషాన్ ఖట్టర్, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ఇది. ఈసారి బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో ఆస్కార్స్ కోసం పోటీ పడనుంది. అయితే భారతీయ చిత్ర పరిశ్రమ నుంచి ఈసారి మొత్తం 24 సినిమాలను ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలించినట్లు తెలుస్తోంది. వాటిల్లో 5 తెలుగు సినిమాలు ఉన్నాయి. అవేంటంటే..

వరల్డ్ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే చలన చిత్ర అవార్డ్సులో 'ఆస్కార్స్'కు ప్రత్యేకమైన స్థానం ఉంది. ప్రతి ఏడాది అమెరికాలోని అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వారు ఈ పురస్కారాలను ప్రదానం చేస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నటీనటులు, సాంకేతిక నిపుణుల ప్రతిభను గుర్తించి సత్కరించడం, అత్యుత్తమ సినిమాలను గౌరవించడం ఈ అవార్డ్స్ ముఖ్య ఉద్దేశ్యం. 1929 నుంచి ప్రతీ సంవత్సరం అవార్డులు ఇస్తూ వస్తున్నారు. అయితే 98వ ఆస్కార్ అవార్డ్స్ అఫీషియల్ ఎంట్రీ కోసం తెలుగు నుంచి పంపించిన సినిమాల జాబితా బయటకు వచ్చింది.

ఆస్కార్ అవార్డ్స్ లో 'బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' విభాగంలో విదేశీ చిత్రాలు పోటీ పడుతుంటాయి. 2026 ఫిబ్రవరిలో ప్రధానం చేసే 98వ అకాడమీ అవార్డ్స్ (ఆస్కార్స్) ఎంట్రీ కోసం ఈసారి భారతీయ చిత్ర పరిశ్రమ నుంచి మొత్తం 24 సినిమాలు పోటీ పడ్డాయి. ఈ విషయాన్ని సెలక్షన్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎన్. చంద్ర తెలిపారు. అవన్నీ హృదయాలను తాకే సినిమాలేనని చెప్పారు. అయితే ఆస్కార్ ఎంట్రీ కోసం ఈసారి తెలుగు ఇండస్ట్రీ నుంచి 5 సినిమాలను పరిశీలనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఆస్కార్ అవార్డ్స్ కోసం 'పుష్ప 2: ది రైజ్', 'కన్నప్ప', 'కుబేర', 'సంక్రాంతికి వస్తున్నాం' 'గాంధీ తాత చెట్టు' చిత్రాలను సెలక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ప్రతీ సంవత్సరం ఇండియన్ సినిమాలోనే బెస్ట్ అనుకున్న చిత్రాలని ఎంట్రీ కోసం పరిశీలిస్తారు. వాటిల్లో అత్యుత్తమం అనుకున్న చిత్రాన్ని భారతదేశం తరపున అఫీషియల్ ఎంట్రీగా పంపిస్తారు. బాక్సాఫీస్ కలెక్షన్స్ గురించి పట్టించుకోకుండా, మంచి కంటెంట్ ఉన్న సినిమాలనే సెలక్ట్ చేస్తుంటారు. కానీ ఇప్పుడు తెలుగు నుంచి కమర్షియల్ సినిమాలను ఎంపిక చేసినట్లు అర్థమవుతోంది. 'గాంధీ తాత చెట్టు' మినహా మిగతా నాలుగు చిత్రాలు ఇదే కేటగిరీకి చెందుతాయి. 98వ అకాడమీ అవార్డ్స్ ఎంట్రీ కోసం 'పుష్ప 2: ది రైజ్', 'కన్నప్ప', 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలను ఫిలిం ఫెడరేషన్ కు సెలక్షన్ కి పంపడంపై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. అవి ఆస్కార్స్ అనుకున్నారా, భాస్కర్ అవార్డ్స్ అనుకున్నారా? అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఆస్కార్ వాల్యూ తీస్తున్నారని సెటైర్లు వేస్తున్నారు. 'హోమ్ బౌండ్', 'ది బెంగాల్ ఫైల్స్', 'కేసరి చాప్టర్ 2' వంటి హిందీ సినిమాలు కూడా ఈ లిస్టులో ఉన్నాయి. అయితే చివరకు 24 సినిమాలలో 'హోమ్ బౌండ్' చిత్రంవైపే కమిటీ మొగ్గు చూపింది. భారత్ తరపున ఈసారి ఆస్కార్ కోసం అఫీషియల్ ఎంట్రీగా సబ్మిషన్ చేయనున్నారు.

ఆస్కార్ అవార్డ్స్ కోసం 1957 నుంచి ప్రతీ ఏడాది మన దేశం తరపున ఒక సినిమాని ఎంపిక చేసి, అధికారిక ఎంట్రీగా పంపిస్తున్నారు. ఇప్పటి వరకూ 'మదర్ ఇండియా' (1957), 'సలాం బాంబే' (1988), 'లగాన్' (2001). 'లాస్ట్ ఫిల్మ్ షో' (2022) వంటి సినిమాలు మాత్రమే ఆస్కార్స్ లో నామినేషన్స్ సాధించాయి. 2024లో 'లాపతా లేడీస్' చిత్రాన్ని ఇండియా తరపున అఫీషియల్ ఎంట్రీగా పంపించారు కానీ, అవార్డుకు నామినేట్ అవ్వలేదు. ఇప్పుడు 'హోమ్ బౌండ్' అనే హిందీ చిత్రాన్ని అఫీషియల్ ఎంట్రీగా సెలెక్ట్ చేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,